News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :64 | ఖమ్మం | మంగళవారం, ఏప్రిల్ 22, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## శ్రీరామసాగర్, నిజాంసాగర్‌లలో పూడిక తీయిస్తాం



- నెల రోజుల్లో టెండర్లు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- రైతుభరోసా అలస్యానికి మన్నించాలి..
- త్వరలో మిగతా వారి ఖాతాల్లో జమ: మంత్రి తుమ్మల
- నిజామాబాద్‌లో రైతు మహోత్సవం ప్రారంభం

శ్రీరామసాగర్, నిజాంసాగర్ జలాశయాల సామర్థ్యం పెంచేందుకు పూడిక తొలగింపు చేపడతామని, ఇందుకు నెల రోజుల్లో టెండర్లు పిలుస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వం రూ. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే.. మూడేళ్లకే కూలిందన్నారు. మనను, మన పిల్లల్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ప్రయోజనం లేకుండా ఖర్చు చేశారని విమర్శించారు. సాగులో శాస్త్రీయ, యాంత్రీకరణ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు నిజామాబాద్ జిల్లా కేంద్రం గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న రైతు మహోత్సవం సోమవారం ప్రారంభమైంది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన 150 స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,

వివరాలు 2లో..



# పెట్టుబడులు పెట్టండి

## జపాన్ వ్యాపారవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానం
## 'వరల్డ్ ఎక్స్‌పో'లో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించిన సీఎం

మా ప్రభుత్వం స్థిరమైన, సులభతర పారిశ్రామిక విధానాలను అనుసరిస్తోంది. తెలంగాణలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు ఉన్నాయి. హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి. భారత మార్కెట్‌తో పాటు.. ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోండి"

"తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం" అని జపాన్ వ్యాపారవేత్తలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఆయన వివరించారు. జపాన్‌లోని ఒసాకాలో జరిగిన 'వరల్డ్ ఎక్స్‌పో'లో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమైంది. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "ఒసాకాలో జరుగుతున్న 'వరల్డ్ ఎక్స్‌పో'లో పాలుపంచుకున్న దేశంలోని మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలవడం గర్వంగా ఉంది. తెలంగాణ, జపాన్‌ల మధ్య చక్కటి సంబంధాలున్నాయి. వీటిని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందాం. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల

వివరాలు 2లో..


## సభా ప్రాంగణంలో దిగిన హెలికాప్టర్.. మంత్రులకు తప్పిన ముప్పు..

- బందోబస్తు ఏర్పాట్లలో ఉన్న పోలీసులకు గాయాలు
- ల్యాండింగ్ సమయంలో భారీగా ఎగిసిపడిన దుమ్ము
- నిజామాబాద్ రైతు మహోత్సవ వేడుకల్లో అధికారుల సమన్వయ లోపం

వివరాలు 2లో..



## నేడు తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాలు..





- ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు మంగళవారం విడుదల
- మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా విడుదల
- కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు
- మార్చి 5 నుంచి 25 వరకు జరిగిన పరీక్షలు
- 9.5 లక్షల మందికి పైగా హాజరు

వివరాలు 2లో..

# మరో భారీ ఎన్ కౌంటర్

- ఝార్ఖండ్‌లో భారీ ఎన్ కౌంటర్.. పెద్ద సంఖ్యలో మావోలు మృతి
- బొకారో జిల్లా 'లుగు' కొండల్లో భారీ ఎన్ కౌంటర్
- ఎనిమిది మంది మావోలను కాల్చి చంపిన బలగాలు
- ఘటనా స్థలి నుంచి పలు ఆయుధాలు స్వాధీనం



మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటివరకు చత్తీస్ గఢ్ లో వరుస ఎన్ కౌంటర్లు జరిగితే... తాజాగా ఇప్పుడు ఝార్ఖండ్ కి సీన్ మారింది. ఝార్ఖండ్ లోని బొకారో జిల్లా లాల్పానియా ప్రాంతంలోని 'లుగు' కొండల్లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఉదయం నుంచి ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతు న్నాయి. సీఆర్పీఎఫ్ తో కలిసి రాష్ట్ర పోలీసులు నిర్వహించిన

వివరాలు 2లో..

# ద్వైపాక్షిక సంబంధాలపై మోదీ, వాన్స్ సమీక్ష

- వాణిజ్య ఒప్పందంపై చర్చల్లో పురోగతిపై సంతృప్తి
- పలు అంతర్జాతీయ అంశాలపైనా ప్రధాని, అమెరికా ఉపాధ్యక్షుడి చర్చలు
- కుటుంబంతో కలిసి ఢిల్లీలో వాన్స్ విహారం

ఉభయ దేశాల ప్రజలకు మేలు కలిగేలా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పం దం కుదుర్చుకునేందుకు భారత్, అమెరికా కొనసాగిస్తున్న చర్చల్లో పురోగతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంధనం, వ్యూహాత్మక సాంకేతికతలు, రక్షణ తదితర రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంచుకోవడంపై దృష్టిసారించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.

వివరాలు 2లో..



# జనసేన కీలక ప్రకటన





- జనసేన 'జనవాణి' కార్యక్రమం పని వేళల్లో మార్పు
- సోమవారం నుంచి గురువారం వరకు కార్యక్రమం
- ఆయా రోజుల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు
- కొనసాగింపుగా సాయంత్రం 4.30 గంటల నుంచి 5.30 గంటల వరకు 'జనవాణి'
- కొత్త పని వేళలు అమల్లోకి వస్తాయని పార్టీ ప్రకటన

వివరాలు 2లో..

# పోప్ ఫ్రాన్సిస్ అస్తమయం

## తుదిశ్వాస విడిచిన క్యాథలిక్ గురువు
## ప్రపంచవ్యాప్తంగా సంతాపాల వెల్లువ



క్యాథలిక్కుల అత్యున్నత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూశారు. ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని వాటికన్ వర్గాలు అధికారికంగా ప్రకటించాయి. "మన పవిత్ర పోప్ ఫ్రాన్సిస్ అందరినీ దుఃఖసాగరంలో ముంచి ప్రభువు వద్దకు చేరుకున్నారు.

వివరాలు 2లో..

# అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి జగన్‌ను ఆహ్వానిస్తాం

- త్వరలో అమరావతి పనుల పునఃప్రారంభం.
- ప్రోటోకాల్ ప్రకారం జగన్ ను కూడా ఆహ్వానిస్తామని మంత్రి నారాయణ వెల్లడి
- గతంలో శంకుస్థాపనకు జగన్ గైర్హాజరు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనుల పునఃప్రారంభం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది పూర్తిగా ప్రభుత్వ కార్యక్రమమని,

వివరాలు 2లో..





## అంబేద్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి
### కేంద్రమంత్రి బండి సంజయ్?



కరీంనగర్ శుభమంగళ గార్డెన్లో?.. బీజేపీ నిర్వహించిన జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్? పాల్గొన్నారు. కొంతమంది ఆ మహనీయుడిని దళితులకే పరిమితం చేస్తున్నారని ..

వివరాలు 2లో..



## చంద్రబాబుపై అభ్యంతరకర వ్యాఖ్యలు...
# వైసీపీ నేత రాజీవ్ రెడ్డి అరెస్ట్

- సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టేవారిపై ఉక్కుపాదం
- సొంత పార్టీ వారైనా కఠినంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం
- చంద్రబాబుపై వ్యక్తిగత దూషణలకు పాల్పడినట్టు రాజీవ్ రెడ్డిపై ఫిర్యాదు

వివరాలు 2లో..

# పెట్టుబడులు పెట్టండి

- మొదటి పేజి తరువాయి

రూపకల్పనకు కలిసి పనిచేద్దాం" అని సీఎం పిలుపునిచ్చారు. ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు ఒసాకా, ప్రపంచంతో కలిసి అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పేర్కొన్నారు.

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ**

**-శ్రీధర్‌బాబు**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. "ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సాధించింది. వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల పరిశ్రమలకు తెలంగాణలో అనుకూల వాతావరణం ఉంది. హైదరాబాద్ సమీపంలో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుంది. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నాం. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్(ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌ల మధ్య ఉన్న జోన్‌లో విద్యుత్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరో స్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉంది. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నాం. మూసీ పునరుజ్జీవంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వేని అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉంది" అని అన్నారు. నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్**

కిటాక్యూషు నుంచి ఒసాకా చేరుకున్న ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం భారత పెవిలియన్‌లో అడుగుపెట్టింది. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఒసాకా ఎక్స్‌పో నిర్వహిస్తారు. అందులో పాల్గొన్న దేశంలోని తొలి రాష్ట్రం తెలంగాణ కావటం విశేషం. ఈ ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. తెలంగాణ సంస్కృతి, పారిశ్రామిక అనుకూల వాతావరణం, కళలు, పర్యాటక ఆకర్షణలను సందర్శకులకు వివరించారు.

# ద్వైపాక్షిక సంబంధాలపై మోదీ, వాన్స్ సమీక్ష

- మొదటి పేజి తరువాయి

నాలుగు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం భారత్‌కు వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ ప్రధాని మోదీతో దిల్లీలో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిని వారిద్దరూ సమీక్షించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సహా పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపైనా సమాలోచనలు జరిపారు. దౌత్యం, చర్చలు మాత్రమే సమస్యల పరిష్కారానికి మార్గాలని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఏడాది భారత్‌లో చేపట్టనున్న పర్యటన కోసం తాను ఉత్సాహంగా ఎదురుచూస్తున్నట్లు వాన్స్‌తో మోదీ పేర్కొన్నారు. విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్ తదితరులు భేటీలో పాల్గొన్నారు. వాన్స్‌తోపాటు పర్యటనకు విచ్చేసిన తెలుగు మూలాలున్న ఆయన సతీమణి ఉషా చిలుకూరి, మరికొందరు అమెరికా అధికారుల కోసం ప్రధాని ప్రత్యేక విందు ఏర్పాటుచేశారు. దిల్లీలోని తన నివాసంలో వాన్స్ దంపతులతో కలిసి మోదీ కలియతిరిగారు. వారి పిల్లలను ముద్దు చేస్తూ.. సరదాగా ముచ్చటించారు. చిన్నారులకు నెమలి పింఛాలను అందజేశారు. ఉషతోనూ మోదీ మాట్లాడారు. ఈ భేటీ వీడియోను ప్రధాని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు.

**అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించి..**

**జేడీ వాన్స్ పిల్లలతో సరదాగా ప్రధాని మోదీ**

అంతకుముందు, 'ఎయిర్‌ఫోర్స్-2' విమానంలో విచ్చేసిన వాన్స్‌కు దిల్లీలోని పాలం ఎయిర్‌బేస్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్వాగతం పలికారు. పిల్లలతో కలిసి వాన్స్ దంపతులు తొలుత స్వామినారాయణ్ అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు.

గొప్ప శిల్పకళా నైపుణ్యంతో నిర్మించిన అక్షర్‌ధామ్ ప్రధానంగా తమ పిల్లల్ని ఎంతగానో ఆకట్టుకుందని ఆలయ అతిథుల పుస్తకంలో వాన్స్ రాశారు. స్థానిక జన్‌పథ్‌లోని సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ ఎంపోరియం (సీసీఐఈ)ను వాన్స్ కుటుంబం సందర్శించింది. వాన్స్ దంపతుల కుమారులు ఇవాన్ (8), వివేక్ (5), కుమార్తె మీరాబెల్ (3) భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టినీ ఆకర్షించారు. ఇవాన్, వివేక్ కుర్తా పైజామా.. మీరాబెల్ అనార్కలీ సూట్, జాకెట్ ధరించి సందడి చేశారు. వారి ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# పోప్ ఫ్రాన్సిస్ అస్తమయం

- మొదటి పేజి తరువాయి

ఆయన తన యావజ్జీవితాన్ని ప్రభువు సేవకు, చర్చికి అంకితం చేశారు. విశ్వాసం, ధైర్యం, విశ్వమానవ ప్రేమ, ముఖ్యంగా నిరుపేదలు, బలహీనుల కోసం సువార్త విలువలతో జీవించాలని మనకు ప్రబోధించారు. ఏసు ప్రభువుకు నిజమైన శిష్యుడిలా మసలుకుని విధేయుడిగా మెలిగారు. దేవుడి అనంతమైన ప్రేమ, దయ పొందగలిగారు" అని పోప్‌నకు కామెర్లెంగోగా వ్యవహరిస్తున్న కెవిన్ ఫారెల్ ప్రకటించారు. మెదడులో రక్తం గడ్డకట్టడం వల్ల ఆయన కోమాలోకి వెళ్లారని, గుండె పనిచేయడం నిలిచిపో యిందని వాటికన్ తెలిపింది. న్యుమోనియా, మూత్రపిండాల సంబంధిత సమస్యలతో గత కొంతకాలం నుంచి పోప్ బాధపడుతున్నారు. యువకుడిగా ఉన్నప్పుడే ఆయన ఊపిరితిత్తుల్లో కొంత భాగాన్ని తొలగించాల్సి వచ్చింది. ఈ ఫిబ్రవరి 14 నుంచి 38 రోజుల పాటు ఆయన ఆసుపత్రిలో చికిత్సపొంది డిశ్చార్జి అయ్యారు. చివరిసారిగా ఫ్రాన్సిస్‌ను వాటికన్ అధికారులు సందర్శించుకునేందుకు భౌతిక కాయాన్ని శాంటా మార్టా ఛాపెల్‌లో, ఆ తర్వాత ఇతర ప్రజల కోసం సెయింట్ పీటర్స్‌లో ఉంచుతారు. అంత్యక్రియల తేదీని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. సాధారణంగా నాలుగో రోజు నుంచి ఆరో రోజు మధ్య నిర్వహిస్తుంటారు. ఆ తర్వాత తొమ్మిది రోజులు సంతాప దినాలుగా పాటిస్తారు. తదుపరి పోప్ ఎంపికకు ఆ సమయంలో మతాధికారులు రోమ్‌కు చేరుకుంటారు. ఈ ప్రక్రియపై వాటికన్ వర్గాలు దృష్టి సారించాయి.

**ప్రజల పోప్‌గా గుర్తింపు**

2013లో పోప్ బెనెడిక్ట్ ఆకస్మిక రాజీనామా తర్వాత 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ బాధ్యతలు చేపట్టారు. లాటిన్ అమెరికా నుంచి ఈ స్థాయికి చేరిన ఘనత ఆయనకే దక్కింది. తన మరణానికి కొన్ని గంటల ముందు ఈస్టర్ పర్వదినాన ఆదివారం వాటికన్ సిటీలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి పోప్ సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని చివరి సందేశంలోనూ ఆకాంక్షించారు. అనారోగ్యం పాలైన తర్వాత అంతమందిలోకి పోప్ రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి వెళ్లారు. అక్కడక్కడా ఆగి చిన్నారులను ఆశీర్వదించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఆదివారమే పోప్ ఆశీస్సులు తీసుకున్నారు. "పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఆయన్ను నిన్ననే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను మర్చిపోలేను. అవి ఎంతో అద్భుతమైనవి" అని వాన్స్ నివాళు లర్పించారు.

**కరుణకు ఆయన ప్రతీక**

**-మోదీ**

పోప్ మరణంపై ప్రపంచవ్యాప్తంగా పలువురు సంతాపాలు తెలిపారు. భారత ప్రభుత్వం మూడురోజులు సంతాప దినాలుగా పాటించనున్నట్లు ప్రకటించింది. ప్రధాని నరేంద్రమోదీ 2021, 2024లో రెండుసార్లు పోప్‌ను కలిశారు. భారత్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు. దానికి ఆయన అంగీకరించారు కూడా. ఈ ఏడాది క్రిస్మస్ తర్వాత ఆయన రావాల్సి ఉంది. "పోప్ ఫ్రాన్సిస్ మరణం చాలా బాధాకరం. కరుణ, వినమ్రత, సహానుభూతి, ఆధ్యాత్మిక ధైర్యానికి ప్రతీకగా ఆయన గుర్తుండిపోతారు. క్రీస్తు ఆశయాల సాధన కోసం చిన్న వయసు నుంచే ఆయన పాటుపడ్డారు. పీడితుల్లో ఆశాస్ఫూర్తి రగిలించారు. నేను గతంలో భేటీ అయినప్పుడు.. సమ్మిళిత అభివృద్ధి విషయంలో ఆయన నిబద్ధత నన్ను ప్రభావితం చేసింది. భారత ప్రజలపై ఆయన అభిమానం ఎంతో విలువైంది" అని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విధివంచితుల విషయంలో పోప్ ప్రేమ, మానవత్వం.. క్యాథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా లక్షల మందిని ప్రభావితం చేసిందని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ పేర్కొన్నారు. సంతాపాలు తెలిపినవారిలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, దుబాయ్ పాలకుడు షేక్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తౌమ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్, పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్, ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్‌సిసి సహా పలు దేశాల నేతలు ఉన్నారు.

**మతాల మధ్య అవగాహన పెంచారు**

**-ఖర్గే**

వేర్వేరు మతాల మధ్య అవగాహన పెంచడానికి పోప్ ఫ్రాన్సిస్ ఎంతో ప్రయత్నించారని, ప్రపంచంలో శాంతి-సామరస్యతలకు బలమైన శక్తిగా నిలిచారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. అసమానతలపై ఫ్రాన్సిస్ నిర్భయంగా మాట్లాడేవారని లోక్‌సభ విపక్షనేత రాహుల్‌గాంధీ చెప్పారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు, వివిధ పార్టీల నేతలు కూడా నివాళులర్పించారు.

**పోప్ మృతిపై జేడీ వాన్స్ సంతాపం**

దిల్లీ: పోప్ ఫ్రాన్సిస్ మృతిపై.. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వాటికన్‌లో ఆదివారమే తాను పోప్‌ను కలిసిన సంగతిని సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్టులో ఆయన గుర్తుచేసుకున్నారు.

# జనసేన కీలక ప్రకటన

:ఏపీ డిప్యూటీ సీఎం, జనసే న అధినేత పవన్ కల్యాణ్ గతంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు 'జనవాణి' కార్యక్రమాన్ని తీసుకొచ్చిన విషయం తెలి సిందే. వివిధ సమస్యలతో ఈ జనవాణికి వచ్చిన ప్రజలను స్వయంగా జనసేనాని కలిసి వారి నుంచి వినతి పత్రాలను తీసుకుని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా జనసేన ఈ కార్యక్రమం నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకుంది. వేసవి కాలం నేపథ్యంలో 'జనవాణి'కి వచ్చే ప్రజల సౌకర్యార్థం ఈ కార్యక్రమం పనివేళలను మార్చినట్లు పార్టీ ప్రకటించింది. ఇకపై సోమవారం నుంచి గురువారం వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, కొనసాగింపుగా సాయంత్రం 4.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ కొత్త పని వేళలు ఇవాళ్టి (ఏప్రిల్ 21) నుంచి అమల్లోకి వస్తాయని జనసేన తెలిపింది. ఈ మేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

## చంద్రబాబుపై అభ్యంతరకర వ్యాఖ్యలు...

# వైసీపీ నేత రాజీవ్ రెడ్డి అరెస్ట్

కూటమి ప్రభుత్వం వచ్చాక సోషల్ మీడి యాలో తప్పుడు పోస్టులు పెట్టేవారిని, యూ ట్యూబ్ చానళ్లలో నోటికొ చ్చినట్టు మాట్లాడే వారిని ఎంతమాత్రం ఉపేక్షించడంలేదు. సొంతపార్టీకి చెందిన వారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటోంది. తాజాగా, సీఎం చంద్రబాబుపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన నెల్లూరు జిల్లా వైసీపీ నేత కాకుటూరు రాజీవ్ రెడ్డిని పోలీసులు నేడు అరెస్ట్ చేశారు. రాజీవ్ రెడ్డి చేజర్ల మండలం పాతపాడు గ్రామానికి చెందిన నేత. చంద్రబాబుపై సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత దూషణలకు పాల్పడినట్టు అతడిపై కేసు నమోదైంది. స్థానిక నేతల ఫిర్యాదుతో పోలీసులు రాజీవ్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.

# మరో భారీ ఎన్ కౌంటర్

- మొదటి పేజి తరువాయి

సంయుక్త ఆపరేషన్ లో ఎనిమిది మంది మావోయిస్టులు హతమయ్యారు. కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్టు సమాచారం. ఎన్ కౌంటర్ జరిగిన ఘటనాస్థలి నుంచి ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, రైఫిల్స్ వంటి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న బలగాలు వాటిని అక్కడి నుంచి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మావోయిస్టుల ఉనికి లేకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. మావోయిస్టులందరూ లొంగిపోవాలని... లేకపోతే ప్రాణాలతో మిగిలి ఉండరని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హెచ్చరించిన సంగతి విదితమే. ఈ ఎన్ కౌంటర్ కు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## సభా ప్రాంగణంలో దిగిన హెలికాప్టర్..

# మంత్రులకు తప్పిన ముప్పు..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైతు మహోత్సవ వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. సోమవారం నిజామాబాద్ లో తలపెట్టిన కార్యక్రమంలో పాల్గొనేందుకు ముగ్గురు మంత్రులు హెలికాప్టర్ లో బయలుదేరారు. అయితే, అధికారుల సమన్వయలోపంతో కలెక్టరేట్ ప్రాంగణంలో ల్యాండ్ కావాల్సిన హెలికాప్టర్.. సభా ప్రాంగణం మధ్యలో దిగింది.

ల్యాండింగ్ సమయంలో వీచిన గాలికి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తోరణాలు కూలిపోయాయి. దీంతో బందోబస్తు ఏర్పాట్లలో నిమగ్నమైన పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. భారీగా ఎగిసిపడ్డ దుమ్ముతో సభకు వచ్చిన జనం ఇబ్బంది పడ్డారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి హెలికాప్టర్‌లో హాజరవుతున్నట్లుగా అధికారులకు సమాచారం అందింది. హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం కలెక్టరేట్ లో ఏర్పాట్లు చేశారు. అయితే, ఈ విషయంలో అధికారుల సమన్వయ లోపం కారణంగా పైలట్ హెలికాప్టర్ ను సభా ప్రాంగణంలోనే దించేశాడు. హెలికాప్టర్ రెక్కల నుంచి గాలి కారణంగా భారీగా దుమ్ము ఎగిసిపడింది. దీంతో సభా ప్రాంగణంలో జనం పరుగులు తీశారు. అదేవిధంగా మంత్రులకు పెను ప్రమాదం తప్పింది. పంట ఉత్పత్తులను ప్రదర్శించేందుకు ఏర్పాటు చేసిన 150 స్టాళ్లలో కొన్ని చిందరవందరగా పడిపోయాయి.

# నేడు తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాలు..

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను మంగళవారం (ఏప్రిల్ 22న) మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాల పరీక్ష ఫలితాల కోసం లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వివరాలను వెల్లడించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ఫలితాలను విడుదల చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా హాజరవుతారని పేర్కొన్నారు. ఫలితాల విడుదలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 5వ తేదీ నుంచి మార్చి 25వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు సుమారు 9.5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలు విడుదలైన తర్వాత విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్‌ను ఉపయోగించి అధికారిక వెబ్‌సైట్ tgbie.cgg.gov.in ద్వారా తెలుసుకోవచ్చని అధికారులు సూచించారు.

# అంబేద్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

- మొదటి పేజి తరువాయి

కాని ఆయన భారతదేశ ప్రజలందరికి దేవుడన్నారు. అంబేద్కర్? జీవితాన్ని యువత ఆదర్శంగాతీసుకోవాలని బండి సంజయ్ సూచించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్? పడినన్ని అవమానాలు ఎవరు ఎదుర్కోలేదన్న కేంద్రమంత్రి వాటినే సోపానాలుగా మార్చుకొని తన చదువును దేశానికి ధారపోసిన గొప్పనేత అన్నారు. కాంగ్రెస్? పార్టీ అంబేద్కర్? ను అవమానించిందని.. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా... ఎన్నికల్లో ఓడించిందన్నారు. అంబేద్కర్? చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలు చేసేందుకు అభ్యంతరం తెలిపిన కాంగ్రెస్? పార్టీ .. ఆయన పార్థివ దేహాన్ని ముంబయి కి పంపి అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్? పార్టీ విమాన చార్జీలు వసూలు చేసిందన్నారు. అంబేద్కర్? ఆశయాలను బీజేపీ అమలు చేస్తుంటే కాంగ్రెస్? ఆయన చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఒకప్పుడు రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్? ఓట్లకోసం ముస్లిం రిజర్వేషన్లకు కుట్ర చేసిందని కేంద్రమంత్రి బండిసంజయ్? అన్నారు.

## శ్రీరామసాగర్, నిజాంసాగర్‌లలో పూడిక తీయిస్తాం

- మొదటి పేజి తరువాయి

పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ధాన్యం ఉత్పత్తి, కొనుగోళ్లలో రాష్ట్రం రికార్డు నెలకొల్పిందని, కాళేశ్వరం నీరు లేకుండానే గత వానాకాలం, యాసంగిలో కలిపి రాష్ట్రంలో 281 లక్షల టన్నుల ధాన్యం పండిందన్నారు. ఈ స్థాయిలో ఉత్పత్తి, కొనుగోళ్లు జరిపిన రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని తెలిపారు. సన్నబియ్యం పంపిణీ ద్వారా దొడ్డు బియ్యం అక్రమ దందాకు చెక్ పెట్టామన్నారు.

## అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి జగన్‌ను ఆహ్వానిస్తాం

- మొదటి పేజి తరువాయి

ప్రోటోకాల్ అనుసరించి జగన్‌ను కూడా ఆహ్వానిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. విలేకరులతో మాట్లాడుతూ మంత్రి నారాయణ ఈ విషయాన్ని వెల్లడించారు. అమరావతి పనులను పునఃప్రారంభించే కార్యక్రమాన్ని ప్రభుత్వమే నిర్వహిస్తుందని, అందువల్ల ప్రతి నాయకుడికి ఆహ్వానం పంపడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆహ్వానం వ్యక్తిగతంగా ఉంటుందా లేక అధికారికంగా సమాచారం అందిస్తారా అన్న ప్రశ్నకు, ప్రోటోకాల్ నియమావళిని అనుసరించి ఆహ్వాన ప్రక్రియ ఉంటుందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. గతంలో 2015లో అమరావతి శంకుస్థాపన కార్యక్రమానికి అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించినప్పటికీ, ఆయన ఆ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతి విషయంలో భిన్నమైన వైఖరిని అవలంబించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, అమరావతిని ఏకైక రాజధానిగా అభివృద్ధి చేయాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించడంతో పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి ప్రాధాన్యత ఏర్పడింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్



**ఏప్రిల్ 21 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రానికి చెందిన గోరంట్ల వెంకటేశం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న చేగుంట తాజా మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకుని మృతి చెందిన వెంకటేశం దశదిన కర్మ కోసం తన వంత సాయంగా 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచుకట్ల శ్రీనివాస్ తో పాటు పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల రవికుమార్, మ్యాకలనాగరాజు,తుమ్మ యాదగిరి కర్రె నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి ఎంఈఓకు తపస్ సన్మానం



**ఏప్రిల్ 21 ( సీ కే న్యూస్) చేగుంట** : నార్సింగి మండల ఎంఈఓ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్సింగి ప్రధానోపాధ్యాయులు పదవి విరమణ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ , తపస్ నర్సింగ్ మండల అధ్యక్షులు స్వామి, మల్లేశ్ ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), ఏప్రిల్ 21,** దుమ్ముగూడెం మండలంలో తాహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. మండలంలోని 46 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల అధికారులు మరియు మండల నాయకులు సమన్వయం తో లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...ద

## రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్గా నియమకం.

తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లయింట్ అథారిటీ వర్రే వెంకటేశ్వర్లు యాదవ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.

రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ గా నియమితులు అయిన.. వర్రే వెంకటేశ్వర్లు యాదవ్ గారిని వారి స్వగృహం లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వేల్పుల యాదమల్లయ్య యాదవ్
జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటేరి
యాదాద్రి భువనగిరి జిల్లా మరియు జిల్లా యాదవ సంఘం నాయకులు ఎలాములా నర్సయ్య యాదవ్.

# భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), ఏప్రిల్ 21,** భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో భూగర్భ జలాల పరిరక్షణ పై భూగర్భ జలాల పరిరక్షణ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గృహాలు, పరిశ్రమలు మరియు వ్యవసాయ క్షేత్రాల్లో ఇంకుడు గుంతలు మరియు ఫామ్ పౌండ్ లు విస్తృతంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ వస్తుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మరియు పట్టణాలలో నీరు ఎక్కడ నిలబడుతుందో, ఇంకుడు గుంతలు ఎక్కడ నిర్మించాలి అనేది గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని ఇంకుడు గుంతల నిర్మాణా ల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో లోని ప్రతి గృహంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఇంకుడు గుంతలు ఉచితంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీలు పరిధిలో ఇంకుడు గుంతలు త్రవ్వినవారికి ఉచితంగా సిమెంట్ రింగ్ లు మరియు కవర్ షీట్ ను అందిస్తామని ఆయన తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో చేపట్టిన వారికి అధికారులు సన్మానం చేయాలని సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణం సరైన రీతిలో చేపట్టాలని నీరు ఇంకుడు గుంతలోకి వెళ్ళు విధంగా నిర్మాణాలు ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వసతి గృహాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ఈ వేసవిలో చెరువుల్లో నీటి నిల్వలు తక్కువగా ఉంటాయని వాటిలో పూడిక తీయు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చెరువుల్లోని పూడిక తీసిన మట్టిని రైతుల వ్యవసాయ పొలం కి ఉపయోగపడు చర్యలు చేపట్టాలని, ఆ వివరాలను రిజిస్టర్లు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని దమ్మపేట, జూలూరుపాడు, చంద్రుగొండ, సుజాతనగర్, చుంచుపల్లి మండలాల్లో 16 గ్రామాలలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నాయని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెద్ద ఎత్తున ఇంకుడు గుంతలు ఫామ్ పాండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వారంలో ఒకరోజు ఇంకుడు గుంతల తవ్వకానికి కేటాయించాలని అధికారులను ఆదేశించారు.

పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలు ద్వారా నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్ ప్రదేశాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి తగిన ప్రదేశాలు గుర్తించాలన్నారు. నీటి వృధా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఒకటే మార్గమని ఇంకుడు గుంతలు త్రవ్వటం విస్తృతంగా చెట్లు నాటడం ద్వారానే భూగర్భ జలాలను పెంపొందించవచ్చును కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు మరియు ప్రజలు అందరూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణాలను జల్ సంచెయ్ జన్ భాగి దారి లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో భూగర్భ జల శాఖ ఏడి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ శాఖ ఈఈ రంజిత్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, అడిషనల్ డిఆర్డిఏ రవి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం 9:00గం.లకు వలిగొండ హై స్కూల్ లో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి మొగిలి పాక గ్రామం .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 21.** మండల కేంద్రంలో ఈ ముఖ్య సదస్సులో ముఖ్య అతిధిగా గౌ. రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటారు అధిక సంఖ్యలో రైతులు కార్యకర్తలు మిత్రులు హజరుకాగలరని మనవి.

## రేపు (April 22) ఉదయం 9:00గం.లకు వలిగొండ హై స్కూల్ లో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు.


కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేఖల ప్రభాకర్ మాజీ ఎంపీటీసీ టేకుల సోమవారం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 21.** మండల కేంద్రంలో ఈ ముఖ్య సదస్సులో ముఖ్య అతిధిగా గౌ. రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటారు అధిక సంఖ్యలో రైతులు కార్యకర్తలు మిత్రులు హజరుకాగలరని మనవి.

## రేపు April 22) ఉదయం 9:00గం.లకు వలిగొండ హై స్కూల్ లో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం సంజీవరెడ్డి సంఘం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 21.** మండల కేంద్రంలో ఈ ముఖ్య సదస్సులో ముఖ్య అతిధిగా గౌ. రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటారు అధిక సంఖ్యలో రైతులు కార్యకర్తలు మిత్రులు హజరుకాగలరని మనవి.

## పదవీ విరమణ అంటే ముగింపు, జీవితానికి కొత్త అధ్యాయం, ఉపాధ్యాయులు జాగన్ లాల్, పెంటగౌడ్



**ఏప్రిల్ 21 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్ కరీంనగర్ ప్రభుత్వ పాఠశాలలో పీజీ హెచ్ ఎం గంగా రావు పదవి విరమణ సభలో మండల విద్యాధికారిగా నీరజ ముఖ్యఅతిగా పాల్గొని, ఈ సందర్బంగా ఉపాధ్యాయులు నీరజ, జగన్ లాల్ పెంట గౌడ్ వారు మాట్లాడు పదవి విరమణ అనేది వయస్సు కే కానీ మనస్సు కు కాదని అని వారు అన్నారు, సార్, పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులతో, ప్రేమతో కూడిన అనుబంధం మ పట్ల చాలా చూపినారు వారికి పదవి.విరమణ సహజం, వారు ఆయుఆరోగ్యాలతో ఉండాలని చేపడం జరిగింది, ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ హెచ్ఎం అమరశేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి నీరజ, మసాయి పేట్ మండల విద్యాధికారి లీలావతి, పీజీ హెచ్ఎం గంగు బాయి, శ్రీ కిషన్, లతంబార్ రావు, శ్రీనివాస్ రావు,వెంకట్ రామ్ రెడ్డి, విట్టల్ రెడ్డి,వారల నర్సింలు, ఎల్ ఫ్ ఎల్ హెచ్ఎం పూర్ణ చందర్,యాదగిరి, సత్యనారాయణ, సిద్ధిరములు, సుధాకర్, ఫరజానా,రాములు సంఘ బాద్యులు మనోహర్ రావు, వెంకటేష్, తిరుపతి రెడ్డి,నర్సింహా రావు, బాల పోచయ్య, రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, పెంట గౌడ్, జగన్ లాల్, విజయందేర్ రెడ్డి, కృష్ణమూర్తి, సంధ్యా రాణి, సునీత, వాణి, తదితరులు పాల్గొన్నారు,

## బీజేపీ తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయిన కుంజా సంతోష్ కుమార్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 21,** తెలంగాణ రాష్ట్ర బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర స్థాయి కమిటీ ఇటీవల నిర్వహించిన నియామక ప్రక్రియలో భాగంగా, పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు కుంజా సంతోష్ కుమార్ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు.

ఈ సందర్భంగా కుంజా సంతోష్ కుమార్ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి కి, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్ కి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ రవి నాయక్ కి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇదే సమయంలో, గిరిజనుల హక్కుల కోసం కృషి చేయడం, గిరిజన యువతలో చైతన్యం నింపడం, పార్టీ సిద్ధాంతాలను, పార్టీ కార్యకలాపాలను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భావజాలాన్ని రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లోకి తీసుకెళ్లేందుకు తన శక్తివంచనలేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# పీ వి కాలనీ రోడ్డులో ప్రమాదకరంగా స్పీడ్ బ్రేకర్లు.

- ద్విచక్ర వాహనాలు ప్రమాదానికి గురై పలువురికి గాయాలు.
- అధికారులు స్పందించాలి.
- సామాజిక సేవకులు కర్నె బాబురావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,** సమితి సింగారం పంచాయతీ కార్యాలయం సమీపం లో పీవీ కాలనీ రోడ్డులో రెండు రోజుల క్రితం ఆకస్మికంగా ఏర్పాటుచేసిన స్పీడ్ బ్రేకర్లు ప్రమాదాలకు నిలయంగా మారాయని వెంటనే వాటిని తొలగించాలని లేదా ప్రమాదాలకు ఆస్కారం లేకుండా వేగనిరోధకాలుగా పనిచేసే చిన్న పాటి బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నె బాబురావు అధికారులను కోరారు. సోమవారం నాడు ప్రమాదాలకు నిలయంగా మారిన స్పీడ్ బ్రేకర్లను ఆయన సందర్శించారు. సమితి సింగారం పంచాయతీ కార్యాలయం మూలమలుపు వద్ద కాలనీ రోడ్డులో రెండు రోజుల క్రితం నిర్మించిన స్పీడు బ్రేకర్లు ఎలాంటి హెచ్చరికలు లేకపోవడంతో గమనించగా పలువురు గాయపడ్డారని ఓ కార్మిక నాయకుడు తెల్లవారు జామున కాలనీ ప్రయాణిస్తూ బ్రేకర్లను గమనించక ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురై తలకు గాయం కావడంతో సింగరేణి ఆసుపత్రికి తరలించారని ప్రస్తుతం సింగరేణి మెయిన్



హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని అధికారుల అనాలోచిత నిర్ణయం పలువురు ద్విచక్ర వాహనాలు కిందపడి గాయాల పాలయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే అధికారులు స్పందించి ప్రమాదాలకు నిలయంగా మారిన స్పీడ్ బ్రేకర్లు తొలగించాలని లేదా తప్పనిసరి అయితే ఎత్తు తగ్గించాలని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని పెయింట్ కూడా వేయాలని లేదా రోడ్డు నిబంధనల ప్రకారం స్టిప్స్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

## బయటకు వెళ్ళిన వృధుడు తిరిగి ఇంటికి రాలేదు



**ఏప్రిల్ 21 ( సీ కే న్యూస్) చేగుంట :**తేదీ 01.04. 2025 నాడు చేగుంట మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన మాందాపురం కిష్టారెడ్డి, వయస్సు 59 సంవత్సరాలు తండ్రి శివారెడ్డి, తన ఇంటి నుంచి, బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాకపోవడంతో, చుట్టుపక్కల వెతుకగా ఆచూకీ లభించలేదు,వారి బంధువులకు, ఫోన్ చేసి అడగగా, మా వద్దకు రాలేదు అని చెప్పడంతో, గత 18 నుంచి వెతుకగ, ఆచూకీ లేకపోవడంతో కుటుంబ సభ్యులు అతని భార్య అయినా మాందాపురం శోభ ఫిర్యాదు మేరకు, చేగుంట సబ్ ఇన్స్పెక్టర్ జి చైతన్యకుమార్ రెడ్డి, ఎస్ఐ,కి ఫిర్యాదు, చేయగా చేగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,

## పాకాల దుర్గా ప్రసాద్ కు సేవా రత్న పురస్కారం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,**భద్రాద్రి లో ప్రముఖ కాంట్రాక్టర్ ప్రజాసేవ కార్యక్రమాల లో ముందు ఉండి అన్నింటా నేను వున్న ను అని అడిగిన వారికి కాదనకుండా సహాయం చేసే గుణం కలిగిన వ్యక్షికి ఎల్ సి ఎఫ్ ఫౌండేషన్ ఒంగోలు వారు జాతీయ సేవా రత్న అవార్డ్ కి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారి గృహంలో నిర్వహించిన కార్యక్రమం లో భద్రాద్రి పట్టణ ప్రముఖులు హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు , తాండ్ర రమణ రావు, డాక్టర్ కృష్ణ ప్రసాద్ , సుబ్బారావ్, ఆదర్శ కుమార్, శంకర్ రావు, రామిరెడ్డి , శంఖ రావు, తిరుమల రావు, అజీమ్, శరత్, వెంకటాచారి, మూర్తి తదితరులు కలసి పాకల దుర్గా ప్రసాద్ కి పూలమాల శాలువాతో సత్కరించి జాతీయ సేవా రత్న అవార్డ్ ను అందజేశారు. సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ పేద వారికి సేవ చేయడం నా బాధ్యత అని భవిష్యత్తు లో ఇంకా ఎన్నో కార్యక్రమాలు భద్రాద్రి మిత్రులతో కలసి నిర్వహిస్తానని తెలియ చేసారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పటిష్టంగా ఉండేదుకు ప్రత్యేక చర్యలు ఎమ్మెల్యే జారె.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,**అశ్వారావుపేట నియోజకవర్గంలో విద్యారంగం అభివృద్ధికి ఇందిరమ్మ బడిబాట కార్యక్రమం మరో మైలురాయిగా నిలవనుంది ఇందిరమ్మ బడిబాట పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో మౌళిక వసతులు కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ గొప్ప చర్యను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వయంగా పర్యవేక్షిస్తూ దమ్మపేట మండలంలో మొండి వర్రెకాలనీ సరోజినాపురం నాగుపల్లి నాచారం చలమప్పగూడెం తొట్టిపంపు మొద్దులగూడెం వడ్లగూడెం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో పూర్తి అయిన మౌళిక వసతులను ప్రారంభించారు.

పర్యటను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ
మన పిల్లలకు బంగారు భవిష్యత్తు నిర్మించాలంటే మెరుగైన మౌళిక వసతులు అవసరం అది నా బాధ్యతగ భావిస్తున్నానన్నారు.
ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో నమ్మకాన్ని పెంచే దిశగా చర్యలు చేపట్టి గ్రామీణ బాలబాలికలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ , ఎంఈఓ కీసరి లక్ష్మీ, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈఈ గోపాల్ రావు, పంచాయతీరాజ్ ఏఈఈ తేజావత్ జంకిలాల్, ఐటీడీఏ ఏఈఈ సుబ్బరాజు, దమ్మపేట సొసైటీ చైర్మన్ యెల్లిన రాఘవరావు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మచ్చల పార్వతి , మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పొదిలి జ్యోతి , షాకీర్ పాషా , ఎర్రగొర్ల రాధాకృష్ణ , రావు గంగాధర్ రావు ,చీకటి శ్రీనివాసరావు, కుంపటి వేణు , యెల్లిన మురళి, జల్లిపల్లి కిషోర్, నూనె శ్రీనివాసరావు, మొరంపూడి వెంకటేశ్వరరావు, దొడ్డ భాస్కర రావు , కర్లపూడి బాలు , గ్రామశాఖ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## పవర్ లిఫ్టింగ్ జిల్లా క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.

- జిల్లా జనరల్ సెక్రటరీ జీవీరామిరెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,**ఖమ్మంలో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు, మాస్టర్ టీం ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకోగా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన డివి శంకర్రావు ( రిటైర్డ్ ఎస్బిఐ మేనేజర్) మాస్టర్ 4 క్యాటగిరిలో 83 కేజీ విభాగంలో 60 కేజీల బరువు ఎత్తి బంగారు పతకం సాధించారు. అంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మాస్టర్ టీం చాంపియన్షిప్ కూడా కైవసం చేసుకుంది. అలాగే ఈనెల 18 19 తారీకులలో హైదరాబాదులో జరిగిన క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 66 కేజీల విభాగం లో మోడెం వంశీకి బంగారు పతకం, మాస్టర్ 2 విభాగంలో 93 కేజీ కేటగిరీలో భవాని శంకర్ కు రజిత పతకం, ఎం రంగారావుకు మాస్టర్ 2 విభాగంలో 105 కేటగిరీలో బంగారు పతకం సాధించినట్లు జిల్లా జనరల్ సెక్రటరీ జీవీ రామిరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తన కార్యాలయంలో సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా జిల్లాకు మంచి పేరు తెస్తున్న క్రీడాకారులను మరియు జిమ్ కోచ్ లను జిల్లా అసోసియేషన్ సభ్యులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, డివి శంకర్రావు, ఎం రంగారావు, భవాని శంకర్ పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ మణుగూరు సీఐ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 21,**అవినీతి నిరోధక శాఖకు నమ్మదగిన సమాచారం మేరకు ఆ శాఖ డిఎస్పి రమేష్ తెలిపిన వివరాల ప్రకార%శీ% మణుగూరు సిఐ సతీష్ కుమార్ భూమి విషయంలో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేస్తానని అలా చేయకుండా ఉండాలంటే తనకు లంచంగా డబ్బులు ఇవ్వాలని అడగగా తమ వద్ద 4 లక్షల రూపాయల డిమాండ్ చేశారని ఏసీబీ అధికారులకు అందిన సమాచారం మేరకు ముందుగానే అక్కడ చేరుకున్న ఏసీబీ అధికారులు. తమకు సంబంధించిన డబ్బులను ముందుగానే సిద్ధం చేసి ఉంచుతారు. మణుగూరు సిఐ సతీష్ మధ్యవర్తిగా గోపి అనే వ్యక్తిని పంపించగా ముందుగానే సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు సంఘటన స్థలంలోనే మధ్యవర్తి డబ్బులు తీసుకుంటుండగా ప్రత్యక్షంగా ఏసీబీ అధికారులు పట్టుకునారు. అనంతరం పూర్తి వివరాల సేకరించిన ఏసీబీ అధికారులు సిఐ డబ్బులు తీసుకోమంటేనే తాను తీసుకున్నట్లు తెలిపిన నిందితుడు. అదే సమయంలో మణుగూరు సిఐ ఒక కేసు నిమిత్తం కొత్తగూడెంలో ఉన్న సిఐను అదుపులోకి తీసుకొని మణుగూరు తరలించి మణుగూరు పోలీస్ స్టేషన్ లోనే విచారణ జరిపారు. విచారణ అనంతరం నిజం నిర్ధారణ జరగగా వారిపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు ఏ వన్ ముద్దాయిగా సిఐ సతీష్ ను ఏ 2 గా గోపిని నిందితులుగా చేర్చడం జరిగింది. అనంతరం ఏసీబీ డీఎస్పీ రమేష్ మాట్లాడుతూ నిందితులను వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## క్రీడా నైపుణ్యం పెంచుకుంటేనే రాణింపు.

- యువత క్రీడా, సాంస్కృతిక రంగాలపై దృష్టి సారించాలి.
- క్రీడా మైదానాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి జరుగుతోంది.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,**కొత్తగూడెం : గ్రామ, పట్టణ స్థాయి క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడపై నైపుణ్యాన్ని పెంచుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో జరిగిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడా కారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ యువత క్రీడా, సాంస్కృతిక రంగాలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం పెంచడమే కాకుండా ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని అన్నారు. యువత అసాంఘిక శక్తులవైపు ఆకర్షితులు కాకుండా భవిషత్తును తీర్చి దిద్దికోవాలని సూచించారు. క్రీడా కారులను ప్రోత్సహించేందుకు క్రీడా మైదానాల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు




కేటాయించడం జరిగిందని, మరిన్ని నిధులు కేటాయించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. క్రీడాకారులు గెలుపు, ఓటమిని సమానం గా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల నిర్వాహకులు కూనంనేనిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కందుల భాస్కర్, భూక్య శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, తోట రాజు, దాసరి శ్రీను, బొంకూరి పరమేష్, నిర్వాహకులు స్టార్లిన్, నరేందర్, జేమ్స్, సాయి, బిట్టు, సంతోష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నామినేటెడ్ అధ్యక్షురాలు ను సన్మానించిన పట్టణ ప్రముఖులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,**భద్రాద్రి లయన్స్ క్లబ్ నామినేటెడ్ అధ్యక్షురాలు గా ఎంపిక చేసిన కమల రాజశేఖర్ ను వారి గ్రహంలో భద్రాచల ప్రముఖులు హరితమిత్ర లయన్ డాక్టర్ గోళ్ల భూపతి రావు, లయన్ పల్లాంటి దేశప్ప, లయన్ కృష్ణార్జున రావు లు డాక్టరు రాజశేఖర్ కమల ను శాలువా తో సత్కరించారు. పర్యావరణ ప్రేమికులైన కమల గులాబీ మొక్కను కూడా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ పర్యావరణ ప్రేమికులు గ్రీన్ భద్రాద్రి లో ఉత్తమ్ సేవలందిస్తు అధ్యక్షులు గా కొనసాగుతున్న డాక్టర్ గోళ్ళ భూపతి రావు , దేశప్ప లు మాట్లాడుతూ సమాజ సేవలో ఎంతో అనుభవము ఉన్న కమలని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా ఎంపికచేయడం శుభ పరిమాణం అని మీకు మా సహకారం ఎల్లప్పుడు ఉంటుంది అని తెలియచేశారు. ఈ సందర్భంగా శ్రీమతి కమల గారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులందరి నీ కలుపుకొని మంచి కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ ప్రెసిడెంట్ కామిశెట్టి కృష్ణార్జున రావు హాజరైనారు.

## రివర్ సైడ్ రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం..

**-డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ గవర్నర్ 2023/24.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21:**రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ భద్రాచలం అధ్యక్షులు డా.మదిపెద్ది రమేష్ బాబు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు వారి సహకారంతో వికలాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రోటరీ తాజా మాజీ గవర్నర్ డాక్టర్ భూశిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ....
భద్రాద్రి లో రోటరీ క్లబ్ రివర్ సైడ్ సేవలు అభినందనీయమని, పేద వారికి సేవ చేయటం ఎంతో ఆనందం కలిగిస్తుందని, వికలాంగులైన ఆళ్ల సారిక, బొక్క భానుతేజ, మాధవి ల కు వీల్ చైర్ లు ఇవ్వడం సంతోషంగా ఉందని చెప్పారు.
క్లబ్ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు 5 వీల్ చైర్ లు పంపిణి చేశామని మరో మూడు ఈరోజు వికలాంగులకు పంచడం ఆనందం గా ఉందని తెలియ చేసారు.
ఈ కార్యక్రమంలో విశిష్ట అతిగా పాల్గొన్న ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ గోళ్ళ భూపతిరావు విశిష్టతగా పాల్గొని రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ సేవలు అద్భుతంగా ఉన్నాయని, గతంలో కూడా పేద మహిళలకు కుట్టుమిషన్లు వీల్ చైర్స్ పంపిణీ చేశారని ఈ కార్యక్రమంలో తనని కూడా ఆహ్వానించి పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి గంజి సంపత్ , కోశాధికారి ధనకొండ రాఘవయ్య, క్లబ్ సభ్యులు బాచినేని రామకృష్ణ,.హరిత మిత్ర డాక్టర్ గోళ్ల భూపతి రావు మరియు యశోద ఫౌండేషన్ సభ్యులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు , మేకల లత, రాయల రాము, అప్పనదాస్ బాబు ,రాజు పెరియార్ తదితరులు పాల్గొనడం జరిగిందని క్లబ్బు కార్యదర్శి గంజి సంపత్ తెలియజేశారు.



## ఏప్రిల్ 29న ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా రెండో మహాసభలను జయప్రదం చేయండి- ఏఐవైఎఫ్



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 21. వలిగొండ మండలం కేంద్రంలో అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ జిల్లా రెండో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహచారి సుద్దాల సాయికుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ ఏప్రిల్ 29న యాదగిరిగుట్టలో లక్కీ ఫంక్షన్ హాల్ లో జరుగు జిల్లా రెండోవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు , దేశాన్ని క్యాన్సర్లా పట్టి పీడిస్తున్న అవినీతి లంచగొండి తనాన్ని రూపుమాపడానికి అవినీతి అంతం – ఏఐవైఎఫ్ పంతంగా శపథం చేసి నిర్విరామ పోరాటాలను కొనసాగిస్తున్నది, విద్య, వైద్యం ఉపాధి హక్కుల సాధన కోసం పదివేల కిలోమీటర్లు సైకిళ్లపై రాష్ట్రం నలువైపుల జాతా నిర్వహించింది. ప్రాణాంతక గుట్కా పాన్ పరాగ్ ల, నిషేధం కోరుతూ గుట్కా తినకు – గుటుక్కు మనకు అని ప్రచారోద్యమంతో పోరు సల్పింది , గుండాయిజం రౌడీయిజం నశించాలని , నైతిక విలువలు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఫ్యాక్షనిస్టులకు సీట్లు ఇవ్వొద్దు – ఓట్లు వెయ్యొద్దు.అనే సామాజిక బాధ్యతను యువతకు గుర్తు చేస్తూ ప్రచారం ఆందోళనలు నిర్వహిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడిగే సుదర్శన్ పవన్ కుమార్ నరేష్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

- భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ రాజేశ్వరి
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహాపురం, రాజారాంపేట, కోర్టల్లగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/నేలకొండపల్లి, ఏప్రిల్ -21:భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహాపురం, రాజారాంపేట, కోర్టల్లగూడెం గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు.

అప్పల నర్సింహాపురం తండా గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 94, రాజారాంపేట గ్రామానికి సంబంధించి 54, కోర్టల్లగూడెం గ్రామానికి సంబంధించి 95 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్.ఏ.క్యూ. ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు.......

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- రైస్ మిల్లర్లు ధాన్యం తరుగు తీయవద్దు
- ధాన్యం కొనుగోలుపై మిల్లర్లు, అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -21:యాసంగి పంట కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా భారత ఆహార సంస్థ నిర్దేశించిన ఎఫ్.ఏ.క్యూ. ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

సోమవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటించని పక్షంలో సదరు కేంద్రాల నిర్వహకులపై చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

భారత ఆహార సంస్థ నిర్దేశించిన ఎఫ్.ఏ.క్యూ. ప్రమాణాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు తరుగు తీయడానికి వీలు లేదని అన్నారు.

యాసంగి సీజన్ లో వచ్చే ధాన్యం జిల్లాలోని రైస్ మిల్లులకు అలాట్మెంట్ చేశామని, కొనుగోలు ప్రక్రియకు మిల్లర్లు సహకారం అందించాలని, ప్రతి మిల్లర్ తప్పనిసరిగా ధాన్యం దింపుకోవాలని అన్నారు.

నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు పంపుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లో తరుగు తీయడానికి వీలు లేదని అన్నారు. ధాన్యం తూర్పారా పట్టిన తర్వాత మాత్రమే రైస్ మిల్లులకు తరలిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.

కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించే సమయంలో నాణ్యత ప్రమాణాలను వ్యవసాయ విస్తరణ అధికారి సర్టిఫై చేయాలని, నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్ లు విజయ్ బాబు, సత్యనారాయణ, పవన్ కుమార్, మిల్లర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం....

- ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ
- భూ భారతి చట్టంపై ఖమ్మం అర్బన్ మండలం డిపిఆర్సీ భవనంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న నగర మేయర్




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ – 21: భూ సమస్యల పరిష్కారానికి, భూ హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశ పెట్టిందని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు.

స్థానిక డిపిఆర్సీ భవనంలో ఖమ్మం అర్బన్ మండలానికి సంబంధించి సోమవారం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో నగర మేయర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భూ హక్కుల రికార్డు సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సవరణ, సాదా బైనామా సమస్యల పరిష్కారం వంటి అవకాశాలు భూ భారతి చట్టంలో ఉన్నాయని, అధికారులు అందించిన ఆర్డర్ పై ఫిర్యాదు ఉంటే అప్పీల్ చేసుకునే వ్యవస్థ ఉందని అన్నారు.

గతంలో ధరణి వ్యవస్థలో ఏవైనా సవరణలు చేయాలంటే రెవెన్యూ అధికారులకు అవకాశం లేదని, కలెక్టర్ కు మాత్రమే అధికారం ఉండేదని, భూ భారతి చట్టం ద్వారా ఇప్పుడు ఇరువురు సవరణ చేయుటకు అవకాశం ఏర్పడిందని అన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, భూ భారతి చట్టం రూల్స్ ఏప్రిల్ 14, 2025 న తీసుకురావడం జరిగిందని, ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు, భూ భారతి చట్టంలో కొనసాగుతాయని, భూ హక్కులకు సంబంధించి ఫిర్యాదులు ఏవైనా ఉంటే మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

భూ భారతి చట్టం తీసుకొని రావడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చాలా మందితో చర్చించి, డ్రాఫ్ట్ బిల్లుపై ప్రజల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత తుది భూ భారతి చట్టం కార్య రూపం దాల్చిందని అన్నారు.

ప్రతి మండలంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, చట్టంపై వచ్చే సందేహాలు, సూచనలు ప్రభుత్వానికి అందిస్తామని అన్నారు. ప్రజల సౌకర్యం కోసం అవసరమైన మార్పులను తీసుకొని వస్తామని అన్నారు. భూ భారతి చట్టం అమలులో వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు ముందస్తుగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద అమలు చేస్తున్నామని తెలిపారు.

మన జిల్లా నేలకొండపల్లి మండలంలో పైలట్ ప్రాజెక్ట్ జరుగుతుందని, ప్రతి గ్రామం లో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని అన్నారు. భూ హక్కుల నిర్వహణ చాలా కీలకమైన అంశమని అన్నారు.

భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టం కీలక అంశాలు, చట్ట ప్రత్యేకతలు, పొందుపర్చబడిన ప్రయోజనాల గురించి అదనపు కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. చట్టంపై రైతులు అడిగిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె. వెంకటేశ్వర రావు, కార్పొరేటర్ కమర్తపు మురళి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవి కుమార్, ఆర్ఐ లు వహీద్, సాయి నరేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేషనరీ, ప్రింటింగ్, ఎలక్ట్రికల్ ఐటమ్స్ సప్లై చేయుటకు టెండర్లు దాఖలు చేయాలి ....

- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్
- అర్హత గల ఏజెన్సీలు మే 9 లోగా టెండర్ ఫారాలు సమర్పించాలి

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -21:ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మం నందు రెండు సంవత్సరాల కాల పరిమితి కొరకు జనరల్ స్టేషనరీ, ప్రింటింగ్, ఎలక్ట్రికల్ ఐటమ్స్ సప్లై చేయుటకు అర్హత గల ఏజెన్సీలు టెండర్లను మే-9 లోగా దాఖలు చేయాలని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మే – 2 లోగా కార్యాలయ పనివేళల్లో 5 వేల రూపాయలు డిమాండ్ డ్రాఫ్ట్/బ్యాంకర్ చెక్ మెడికల్ సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మం పేరున తీసి టెండర్ ఫారాలను పొంది, తిరిగి మే-9 లోగా సమర్పించాలని డాక్టర్ కిరణ్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యువతకు ఉపాధి కల్పన కోసం మూడంచెల వ్యూహం అమలు.... డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

- 100కు పైగా కంపెనీలలో 5 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ
- త్వరలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కసరత్తు
- 9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం
- యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలి
- మధిర పట్టణం రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం

సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, ఏప్రిల్ -21:కోరి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన కోసం ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

5 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో సోమవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పాలకులు యువత ను నిర్లక్ష్యం చేశారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు.

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా మొదట పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రక్షాళన చేసి జాబ్ కేలండర్ విడుదల చేసామని, మొదటి దశలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని అన్నారు.

రెండవ దశలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న గ్లోబలైజేషన్ లో భాగంగా వస్తున్న మార్పులను అలవర్చుకొని బహుళ జాతుల సంస్థలకు రాష్ట్రంలో అవసరమైన వనరులు కల్పించి భారీ ఎత్తున పెట్టుబడులు, వీటి ద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నామని అన్నారు.

మూడవ దశలో ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యువతకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని, స్వయం ఉపాధి కోసం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించామని అన్నారు.

చదువు పూర్తి చేసుకున్న వారు ఖాళీగా ఉండకుండా, సొంత ఆదాయంతో ముందడుగు వేసేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని, ఇక్కడ ఉద్యోగం పొందిన వారు ఇక్కడితోనే ఆగిపోకుండా ఇది మొదటి మెట్టుగా భావించి వచ్చిన జీతంతో వారి జీవితంలో పెట్టుకున్న గొప్ప లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేడు మధిర పట్టణంలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా ఒకే రోజు 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు.

యువత రాష్ట్రానికి గొప్ప వనరు అని, రాష్ట్ర జిడిపి పెరుగుదలకు, కుటుంబ బాగు కోసం, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఖాళీగా ఉండే యువత సంఘ విద్రోహ శక్తులకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, చివరి వయసులో తల్లిదండ్రులను బాధపడకుండా చూసుకోవాలని, యువత సన్మార్గంలో నడిచేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని అన్నారు.

రాష్ట్రంలోని యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసిందని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఆలోచనతో 60 యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి ఒకేసారి 11 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఈ పాఠశాలల ద్వారా నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి అన్ని వసతులు కల్పిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించేందుకు మనపై నమ్మకం ఉండడం చాలా ముఖ్యమని, చిన్న ఉద్యోగమైన మనం చేరితే మనలో విశ్వాసం పెరుగుతుందని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది తోడ్పాటు అందిస్తుందని అన్నారు.

యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, జాబ్ మేళాలో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. మేగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎంకు ఇంచార్జి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ మెగా ఉద్యోగ మేళాలో సింగరేణి జనరల్ మేనేజర్ సాలీం రాజు, వివిధ కంపెనీల ప్రతినిధులు, యువత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు



**తల్లాడ ఏప్రిల్ 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మండలంలో పలుచోట్ల ఇటీవల కాలంలో అకాల వర్షాలకు వరి మిరప మొక్కజొన్న పంటలకు విపరీతంగా నష్టం వాటిల్లింది సోమవారం తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో గోపాలపేటలో తడిచిన ధాన్యాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు మాట్లాడుతూ మండలంలో అనేక చోట్ల ఇటీవల కరిసిన భారీ వర్షాలకు విపరీతంగా నష్టపోయారని నష్టపోయిన రైతాంగాన్ని వ్యవసాయ శాఖ నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని కొనుగోలు సెంటర్ల వద్ద తార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచాలని ధాన్యానికి సరిపోను గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొడ్డ పిన్ని పాపయ్య పారసాని వెంకటయ్య చల్లగొండ కృష్ణయ్య పారసాని సత్యనారాయణ దిరిసాల రవి సుబ్బారావు దొడ్డ పిన్ని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ నాయకులు దిరిశాల దాసురావు, మాజీ జడ్పీటీసీ ప్రమీల దంపతులు..



**తల్లాడ ఏప్రిల్ 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తనయ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల నాయకులు దిరిశాల దాసురావు, తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల దంపతులు కలిశారు. ఆదివారం రాత్రి కల్లూరు మండలంలోని లింగాల గ్రామంలో ఓ నూతన గృహప్రవేశానికి కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా దాసురావు దంపతులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య కవితకు వారిని పరిచయం చేసి కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే......

- నాడు నేడు రేపు తెలంగాణ ప్రజల కోసం పేగులు తెగేదాకా కొట్లాడేది గులాబీ జెండానే- గట్టు యాదవ్



**పెబ్బేర్ మున్సిపాలిటీ ఏప్రిల్/21 ( సికే న్యూస్)** పెబ్బేరు మండల కేంద్రం లోని కంచిరావుపల్లి షాగాపూర్ రంగాపూర్ గ్రామాలలో మండల అధ్యక్షులు వనం రాములు ఆధ్వర్యం లో చలో వరంగల్ జన సమీకరణ ఏ విధంగా జరుగుతుందో పర్యవేక్షించడానికి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మీడియ కన్వీనర్ నందిమల్ల అశోక్ కురుమూర్తి యాదవ్ విజయ్ లు రావడం జరిగింది. గట్టు యాదవ్ మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభకు భారీగా తరలి వెళదాం అని, 25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం అని వారు అన్నారు.ప్రతి గడపనుండి ఒకరు కదలాలని, చరిత్రలో నిలిచిపోయే సభ, ప్రతి ఒక్క రైతు ముసలి ముతక కార్మికుడు కర్షకుడు కే సి ఆర్ మళ్ళీ సీఎం అయ్యుంటె బాగుండు అని గ్రామాల్లో స్వచందంగా జనాలు కదులుతున్నారని వారు అన్నారు.1200 ఎకరాల్లో సభ ఉంటుందని, వచ్చే జనానికి సరిపడా నీరు మజ్జిగ ప్యాకెట్లు ఉంటాయని అన్నారు. గ్రామాలనుంచి తరలించే నాయకులు కూడా తమ తమ వాహనాల్లో గ్లూకోజ్, మజ్జిగ పాకెట్స్ ఉండేలా చూసుకొని, వచ్చిన ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకోవాలని సూచించారు. ఎట్టికైనా మట్టికైనా మనోడు ఉండాలి అంటారు. అధికారం లో ఉన్నప్పుడు ఏనుగుల్లా తిని పోయిన వారిని క్షమించే పరిస్థితి లేదని,అధికారం లేనప్పుడు కష్టపడేటోడు ఓన్లీ బి అర్ ఎస్ కార్యకర్తలే అని అన్నారు. కార్యక్రమం లో బి అర్ ఎస్ ముఖ్య నాయకులు పెద్దింటి వెంకటేష్, మజీద్, సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్, బి అర్ ఎస్ గ్రామ నాయకులు గోపాల్ రామచంద్రయ్య, పురుషోత్తం రెడ్డి హర్షవర్ధన్, గిరి ,బాలస్వామి మన్యం ,బాలచంద్ర రెడ్డి, బాలరాజు పరమేష్, సందీప్, రవి, వేణు రెడ్డి, వెంకటస్వామి ,చంద్రయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం...

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి
- భూ భారతి చట్టంపై రెడ్డిపల్లిలోని అమ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఖమ్మం ఎంపీ



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -21:**గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వెబ్ సైట్ లో పరిష్కారం లేకుండా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశ పెట్టిందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి అన్నారు.

ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలోని అమ్మ ఫంక్షన్ హాలులో సోమవారం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఖమ్మం ఎంపీ, జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో భూ సమస్యలు పరిష్కారం కాక, కొత్త సమస్యలు ఏర్పడ్డాయని, అటువంటి సందర్భంలో భూ సమస్యల పరిష్కారం సజావుగా పరిష్కరించుకునేందుకు ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు. మాధాపురంలో తాత గారి నుండి తమకు 40 ఎకరాల భూమి ఉండేదని, ధరణిలో వేరే పేర్ల మీద భూమి వస్తే పరిష్కారం కోసం కోర్టుకు వెళ్ళాల్సి వచ్చిందని అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, లాయర్లు, వ్యవసాయదారులతో చర్చించి భూ భారతి చట్టం తీసుకొని వచ్చారని అన్నారు. సాదా బైనామా పరిష్కారం, రికార్డులో తప్పుల సవరణ, దేవాదాయ భూముల పరిష్కారం, సర్వే మ్యాప్ తయారీ, భూ హక్కుల రికార్డు పరిష్కారం చూపించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎటువంటి తొందర లేకుండా బాగా చర్చించి చట్టం తీసుకొని వచ్చారని, భూ భారతి చట్టంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఎంపి సూచించారు.

కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ భూ సమస్యలలో చాలా వరకు పరిష్కార మార్గాలను భూ భారతి చట్టంలో పొందుపర్చడం జరిగిందని అన్నారు. మ్యుటేషన్, ఓఆర్సిస్, ఇనాం భూములకు, భూ టైటిల్స్ సంబంధించి ఫిర్యాదులు ఏవైనా ఉంటే మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ప్రజలు అందించిన దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.ఆర్.ఎస్.ఆర్. ఎక్సెస్ సమస్యల పరిష్కారం కోసం పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్రంలో 4 మండలాల్లో సర్వే జరుగుతుందని, మన జిల్లాలో నేలకొండపల్లి మండలంలో ఇది అమలు అవుతుందని అన్నారు. భూ భారతి చట్టంపై ఇంకా ఏమైనా సూచనలు, సలహాలు ఉంటే అందించాలని, ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం రూల్స్ తీసుకురావడం జరిగిందని, ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని, భూ హక్కులకు సంబంధించి ఫిర్యాదులు ఏవైనా ఉంటే మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేలా కరపత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి పుల్లయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను వెంటనే పరిష్కరించాలి... జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారిణి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -21:**ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి, డిఆర్డీవో సన్యాసయ్యతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

తల్లాడ మండలం వెంకటగిరి గ్రామస్థులు డి. వీర నారాయణ, తనకు నీటి పారుదల శాఖ నందు ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆర్డరు ఇచ్చారని, హై కోర్టు ఆర్డర్ ప్రకారం తనకు ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఆర్వో ఆదేశించారు.

ఖమ్మం నగరానికి చెందిన ఎం. హరి శ్రావణ్ కుమార్ 2016 లో డీగ్రి పూర్తి చేసుకున్నానని, తనకు సదరం సర్టిఫికెట్ ఉందని, తనకు రేషన్ షాపు డీలర్ షిప్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.డి.ఓ/ డి.ఎస్.ఓ లకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దర్గమ్మ కు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్





**తల్లాడ, ఏప్రిల్ 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రి నరసింహారావు అమ్మమ్మ పగడాల దర్గమ్మ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. సోమవారం అన్నారుగూడెం గ్రామంలో దర్గమ్మ దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై దర్గమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అన్ని వేళల దర్గమ్మ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దర్గమ్మ జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు అందించిన ఫ్రీజర్ బాక్స్ దయానంద్ ప్రారంభించారు. ఈ ఫ్రీజర్ బాక్స్ ని ఎవరైనా తమ అవసర నిమిత్తం ఉపయోగించుకోవచ్చని దయానంద్ తెలిపారు. దర్గమ్మ జ్ఞాపకార్థంగా ఫ్రిజర్ బాక్స్ అందించిన కుటుంబ సభ్యులను దయానంద్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాప సుధాకర్, యువజన కాంగ్రెస్ నాయకులు కటికి కిరణ్, అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు, తల్లాడ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ప్లీనరీ కి తరలి వెళ్లిన ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమ కారులు



**సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (%ఖఖీ%) రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు, సికింద్రాబాద్ లో సీతాఫల్మండి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే ప్లీనరీ సమావేశానికి తెలంగాణ ఉద్యమ కారులు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తరలి వెళ్లారు .ఈ ప్లీనరీ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లో భాగంగా 250 గజాల స్థలాన్ని ,

25 వెయ్యిల పెన్షన్ సౌకర్యాన్ని మరియు ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్

డా. కె.వి కృష్ణారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ ఉద్యమ కారులు రవిచంద్ర చౌహాన్, నే లవెల్లి వెంకటేశ్వరావు , పెళ్ళూరి విజయ్ కుమార్,రెడ్డే బోయిన వరలక్ష్మి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు , రాచమల్ల ఉమా యాదవ్ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం, కామని అనంతలక్ష్మి, గద్దె వెంకట్రామయ్య,వెంకటప్పయ్య,గోపయ్య గౌడ్, యాకూబ్ ,అంకాలు, రాము,శివరాం నాయక్, స్వరూప, ధనలక్ష్మి, జయ, పద్మ, మేరీ, యాకలక్ష్మి వెంకటమ్మ, మంగమ్మ,పద్మ,లాలమ్మ,వెంకటలక్ష్మి,మల్లమ్మ,వీరమ్మ,అంకమ్మ ,కిరణ్, పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు అన్నప్రాసనలు

# అక్షరాభ్యాసం ఫుడ్ ఎగ్జిబిషన్ కార్యక్రమం

## ముఖ్య అతిధిగా పాల్గొన్న తహశీల్దార్ కరుణ శ్రీ




**సి కె న్యూస్ ప్రతినిధి :** తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ కూసుమంచి మండలం నాయకన గూడెం సెక్టార్ పరిధిలో పోషణ పక్షంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు అన్నప్రాసనలు అక్షరాభ్యాసం ఫుడ్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం ప్రాజెక్టు సీడీపీఓ కవిత గర్భిణీలను ఉద్దేశించి ప్రసంగిస్తూ 1000 రోజుల ప్రాముఖ్యత గర్భిణీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఐఎఫ్ఎ రక్తహీనత వీటన్నిటి గురించి వివరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూసుమంచి మండలం ఎమ్మార్వో కరుణశ్రీ గర్భిణీలు బాలింతలు పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వివరించారు. అలాగే నాయకన గూడెం సబ్ సెంటర్ డాక్టర్ ఆశ గర్భిణీలు తీసుకోవలసిన ఐరన్ ,కాల్షియం టాబ్లెట్స్ మరియు గర్భిణీల ఏ ఎన్ సి ల గురించి వివరించారు. హాజరైన వారందరి చేత పోషణప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమానికి , ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అంగన్వాడీ టీచర్స్ ,భగత్ వీడు తండా ప్రైమరీ స్కూల్ టీచర్స్ పంచాయతీ సెక్రటరీ ఏఎన్ఎం , ఆశా వర్కర్స్ గ్రామంలో ఉన్న పెద్దలు పాల్గొన్నారు..







# సమస్య ఏదైనా తగ్గేదేలే అంటున్న హీరోయిన్లు



షీ అవార్డ్‌లో వరలక్ష్మి శరత్‌కుమార్ తెల్లటి డ్రెస్‌లో గ్లామరస్ లుక్‌లో నెయిల్స్

ఎలాంటి సమస్యనై నా, ఎన్ని ఇబ్బందులనైనా ధైర్యం, సంకల్పంతో ఎదుర్కోవచ్చని చాటి చెప్తున్నారు సౌత్ హీరోయిన్లు. కేవలం ఆన్ స్క్రీన్ పైనే కాదు, ఆఫ్ స్క్రీన్ లో కూడా తాము స్ట్రాంగే అని నిరూపిస్తున్నారు మన హీరోయిన్లు. వారిలో నభా నటేష్, రకుల్ ప్రీత్ సింగ్, సమంత, రష్మిక ఉన్నారు.ఒక ఆరు నెలల ముందు జిమ్ లో 80 కేజీలు బరువు లిఫ్ట్ చేస్తున్నప్పుడు అనుకోకుండా గాయపడింది రకుల్ ప్రీత్ సింగ్. చిన్న గాయమే కదా తగ్గిపోతుందనుకుని ముందు దాన్ని అశ్రద్ధ చేసిందట రకుల్. కానీ ఉండేకొద్దీ ఆ ప్రాబ్లమ్ చాలా పెద్దదైందని, దాని వల్ల ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి వచ్చిందని, ఆరు నెలలుగా ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నప్పటికీ ఇంకా పూర్తిగా కోలుకోలేదని చెప్తోంది. అయితే దాని తీవ్రత గతంలో కంటే ఇప్పుడు కాస్త తగ్గిందని, మెల్లిగా ఇప్పుడు తన పనులు తాను చేసుకోగలుగుతున్నానని, అన్నీ సిట్యుయేషన్స్ మనకు అనుకూలంగానే ఉండవని, కొన్నిసార్లు మన మైండ్, బాడీ మనకు ఏవో చెప్పడానికి ట్రై చేస్తాయని వాటిని వింటూ ఆ దారిలో నడవాలని ఏదీ అతిగా చేయకూడదని, అప్పుడే మంచి ఆరోగ్యం దక్కుతుందని రకుల్ ప్రీత్ సింగ్ తెలిపింది.నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నభా నటేష్ కొన్నాళ్ల కిందట యాక్సిడెంట్ కు గురై తీవ్రంగా గాయపడింది. దీంతో సినిమాలకు దూరమవాల్సి వచ్చింది నభా. ఇప్పుడు ఆ గాయం నుంచి కోలుకున్న నభా, మళ్లీ వరుస సినిమాలతో అలరించడానికి రెడీ అవుతోంది. రెస్ట్ తీసుకున్న టైమ్ లో సమయం విలువ తెలిసిందని, ఆ టైమ్ లో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని నభా తెలిపింది.

ఇక సమంత మయోసైటిస్ సమస్యతో ఎంత ఇబ్బంది పడిందో అందరికీ తెలుసు. ఆ వ్యాధికి ట్రీట్‌మెంట్ తీసుకోవడానికే సమంత సినిమాల నుంచి గ్యాప్ కూడా తీసుకుంది.



సిటాడెల్ సెట్స్ లో ఆ వ్యాధి వల్ల ఎన్నోసార్లు స్పృహ తప్పి పడిపోయిందట సమంత. ఎలాగైనా ఆ ప్రాజెక్టు పూర్తైతే చాలని ఎన్నో సార్లు అనుకున్నానని చెప్తున్న సమంత ఇప్పుడు ఆ సమస్య నుంచి పూర్తిగా కోలుకుని వరుస ప్రాజెక్టులతో బిజీ అవుతూ నిర్మాతగా కూడా కొత్త వ్యాపారాన్ని మొదలుపెట్టి సత్తా చాటాలని చూస్తుంది.

వీరంతా ఒకెత్తయితే రష్మిక మరింత స్పెషల్. కాలికి గాయమైనా కట్టు కట్టుకుని, నడవలేకపోయినా తన పని తాను చేసుకుంటూ వెళ్తుంది. నడవలేని సిట్యుయేషన్ లో ఉన్నా వీల్ ఛైర్ లో ఉండి కూడా సినిమా ప్రమోషన్స్ కు హాజరై అందరినీ ఆశ్చర్యపరించి. ఆ కాలి గాయం మరో 9 నెలల పాటూ అంతే ఉంటుందని, అందుకే అది తగ్గేవరకు వెయిట్ చేయకుండా కమిట్ అయిన వర్క్ ను పూర్తి చేస్తున్నానని రష్మిక అంటోంది. కాలు బాలేకపోయినా రష్మిక ప్రమోషన్స్ లో పాల్గొంటున్న తీరు అందరినీ ఇన్‌స్పైర్ చేస్తుందని రీసెంట్ గా సల్మాన్ ఖాన్ కూడా ఆమెను పొగిడిన సంగతి తెలిసిందే.



సొగసైన తెల్లని దుస్తులలో సంచనా నటరాజన్ గ్రేస్‌ఫుల్ లుక్



## ఆ స్టార్ హీరోతో ప్రేమలో పడాలనుంది

అర్జున్ రెడ్డి మూవీతో తెలుగు తెరకు పరిచయమైన షాలినీ పాండే ఫస్ట్ మూవీతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. ఆ సినిమాలో షాలినీని చూసి టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ అయిపోతుందనుకున్నారంతా. కానీ షాలినీ పాండేకి మాత్రం అనుకున్నంతగా ఆఫర్లు రాలేదు. సినిమాలు చేసినా చేయకపోయినా షాలినీ నెట్టింట ఫోటోలు షేర్ చేస్తూ అందరికీ టచ్ లోనే ఉంది.అర్జున్ రెడ్డి తర్వాత వరుస పెట్టి సినిమాలు చేస్తుందనుకున్న షాలినీ దాని తర్వాత అప్పుడప్పుడు ఓ సినిమా చేసింది కానీ ఎక్కువ మొత్తంలో అయితే సినిమాల్లో నటించలేకపోయింది. ప్రస్తుతం హిందీలో సినిమాలు చేస్తూ అక్కడ సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న షాలినీ పాండే 2022లో జయేష్ బాయ్ జోర్దార్ సినిమాలో రణవీర్ సింగ్ తో కలిసి నటించి అందరితో మంచి మార్కులు వేయించుకుంది.గత కొన్నాళ్లుగా సాలిడ్ హిట్ కోసం వెయిట్ చేస్తున్న షాలినీ తాజాగా ఓ చిట్ చాట్ లో తనకు ఓ స్టార్ హీరో తో కలిసి నటించాలనున్నట్టు తెలిపింది. ఒక్కరోజైనా ఆ హీరోతో కలిసి వర్క్ చేయాలనుకుందని తన మనసులోని కోరికను బయటపెట్టింది షాలినీ. ఆ స్టార్ హీరో మరెవరో కాదు బాలీవుడ్ అందగాడు రణ్‌బీర్ కపూర్.రణ్‌బీర్ కళ్లల్లో ఏదో మ్యాజిక్ ఉందని, అతడిలో ఏదో మాయ ఉందనిపిస్తుందని, స్క్రీన్ పై అతనితో కలిసి నటించాలనుందని, అతనితో కలిసి ప్రేమలో పడటానికి ఎంతగానో ఎదురుచూస్తున్నట్టు షాలినీ చెప్పుకొచ్చింది. మరి రణ్‌బీర్ తో కలిసి నటించాలనే షాలినీ కోరిక తీరుతుందో లేదో చూడాలి. ప్రస్తుతం ధనుష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇడ్లీ కడై సినిమాలో షాలినీ కీలక పాత్రలో నటిస్తోంది.

తనను చాలా మంది ఆలియా భట్ తో పోలుస్తుంటారని, అలా పోల్చడం తనకసలు నచ్చదని ఈ సందర్భంగా షాలినీ చెప్పుకొచ్చింది. ఆలియా భట్ ఎంతో మంచి పెర్ఫార్మర్ అని, ఇండస్ట్రీకి మరో ఆలియా అవసరం లేదని తెలిపింది. తనను నటిగా గుర్తిస్తే చాలని, ఎవరితో పోల్చాల్సిన పన్లేదని షాలినీ పాండే తెలిపింది.